# సర్క్యులర్

ప్రియతమ పంపిణీదారులకు మరియు ఫ్రాంచీస్‌లకు,

మీకు శుభాకాంక్షలు!!!

మీరు మా విలువైన చానల్ భాగస్వాములు. కంపెనీ వ్యాపారం రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే (ఆర్‌బిఐ) క్రమబద్ధంచేయబడుతోందని మరియు చెల్లింపు మరియు పరిష్కార వ్యవస్థల చట్టం 2007 నిబంధనలు, దీని కింద ఆర్‌బిఐ రూపొందించిన నియమ నిబంధనలు మరియు జారీచేసిన మార్గదర్శకాలు, యాంటి-మనీ లాండరింగ్ (ఎఎంఎల్) మార్గదర్శకాలు, టెర్రరిస్టులకు ఫైనాన్స్ చేయడంపై పోరాడే (సిఎఫ్‌టి) మార్గదర్శకాలు, మీ కస్టమర్‌ని తెలుసుకోండి (కెవైసి) మార్గదర్శకాలు కంపెనీ వ్యాపారానికి వర్తింపజేయబడ్డాయని మీకు తెలిసిందే. కాబట్టి, నిరాటంకంగా వ్యాపారం చేయడానికి సదరు నిబంధనలకు కట్టుబడవలసిన బాధ్యత కంపెనీకి మరియు చానల్ భాగస్వాములకు ఉంది. వ్యాపారం దెబ్బతినకుండా కంపెనీ మరియు చానల్ భాగస్వాముల ప్రయోజనాలను పరిరక్షించేందుకు కంపెనీ ఈ సర్క్యులర్ జారీచేస్తోంది.

నకిలీ లాటరీ స్కీమ్‌లు/స్కామ్‌ల్లో పాల్గొనవలసిందిగా మోసగాళ్ళు/సంఘ వ్యతిరేక శక్తులు అనేక మంది పంపిణీదారులను మరియు ఫ్రాంచీస్‌లను ప్రలోభపెడుతున్నట్లు యాంటి-టెర్రరిస్టు స్క్వాడ్‌లు, సైబర్ నేరాల సెల్స్, క్రైమ్ బ్రాంచిలు మరియు భారతదేశ వ్యాప్తంగా వివిధ పరిశోధన ఏజెన్సీలచే పరిశోధించబడుతున్న పెద్ద సంఖ్యలో కేసులను బట్టి మా దృష్టికి వచ్చింది.

మా గౌరవనీయులైన పంపిణీదారులకు మరియు ఐసిడబ్ల్యులకు వాళ్ళ బ్యాంకు అకౌంట్ వివరాల గురించి అడుగుతూ +92 (పాకిస్థాన్) కోడ్‌తో ప్రారంభమయ్యే దేశంలోని వివిధ నంబర్ల నుంచి కాల్స్ అందాయి. అనేక మంది పంపిణీదారులు నిజంగా బ్యాంకు వివరాలు ఇవ్వగా వాళ్ళ బ్యాంకు అకౌంట్‌ల్లో పెద్ద ఎత్తున డబ్బు జమ అయ్యింది. ఆ తరువాత కాలర్ మళ్ళీ పంపిణీదారులకు కాల్ చేసి ఆ డబ్బులను వాళ్ళ అకౌంట్‌ల్లో జమచేయవలసిందిగా కోరారు మరియు డబ్బు డిపాజిట్ చేసినట్లుగా ఇట్జ్‌కార్డుల పాస్‌వర్డ్‌లు మరియు అకౌంట్ నంబర్లు ఇవ్వవలసిందిగా పంపిణీదారులను అడిగారు.

★ కొన్ని కేసుల్లో ఒక వ్యక్తి అపరిచిత వ్యక్తికి ఫోన్ చేసి (పంపిణీదారుడు లే ఐసిడబ్ల్యు) అతని బ్యాంకు అకౌంట్ నంబరు అడుగుతారు మరియు అపరిచిత వ్యక్తి అకౌంట్‌లోకి అనేక మంది సామాన్య ప్రజలను తీసుకొస్తారు (లాటరీ తగిలిందని వాళ్ళకు చెప్పి, ప్రాసెసింగ్ ఫీజుగా డబ్బు డిపాజిట్ చేయవలసిందిగా వాళ్ళను కోరతారు).

★ అప్పుడు ఆ వ్యక్తి అపరిచిత వ్యక్తికి కాల్‌చేసి ఆ డబ్బును విత్‌డ్రా చేసి ఇట్జ్‌క్యాష్ కార్డులను కొనడానికి ఇట్జ్‌క్యాష్ డిస్టి వద్దకు వెళ్ళవలిందిగా అడుగుతాడు.

★ కార్డులు కొనగానే, పాకిస్థాన్‌లో ఉన్న కాల్ చేసి, ఇట్జ్‌క్యాష్ కార్డుల పాస్‌వర్డ్‌లు మరియు అకౌంట్ నంబర్లు ఇవ్వవలసిందిగా అపరిచిత వ్యక్తిని అడుగుతాడు.

వీళ్ళు మన దేశంలోని అనేక నగరాల్లో అనేక మంది ప్రజలను మోసగిస్తున్నారు మరియు ఇప్పుడు ఈ విషయం పోలీసుల దృష్టికి రాగా సిబిఐ అధికారులు నేరపరిశోధన చేస్తున్నారు. మా పంపిణీదారులు కొందరు కూడా ఈ కేసుల్లో అరెస్టయ్యారు మరియు అకౌంట్ నంబర్లు ఇచ్చి ఇలాంటి మోసపూరిత కార్యకలాపాల్లో భాగస్వాములు అయినందుకు జైలులో ఊచలు లెక్కపెడుతున్నారు. తెలిసో లేదా తెలియకో మీలో ఎవరైనా ఇలాంటి బోగస్ లాటరీ స్కీమ్‌లు/స్కామ్‌ల్లో పాల్గొంటే, మీపై ఎఎంఎల్/సిఎఫ్‌టి/కెవైసి/పిఎస్‌ఎస్ మార్గదర్శకాలు, రెగ్యులేషన్‌లు మరియు చట్టం కింద చర్యకు బద్ధులవుతారు.

కొత్త వాళ్ళకు లేదా అపరిచిత వ్యక్తులకు ఫోన్‌పై కార్డులు విక్రయించేటప్పుడు జాగ్రత్తగా మరియు సావధానంగా వ్యవహరించవలసిందిగా ఐఎఫ్‌టిఎస్‌పిఎల్ ఇందుమూలంగా మీకు సలహా ఇస్తోంది మరియు రిటెయిలర్‌లు లేదా ఐసిడబ్ల్యులు కాని ప్రజలకు కార్డులు జారీచేసేటప్పుడు మీరు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నది. ఎవరైనా కస్టమర్ అధిక డినామినేషన్‌లు గల కార్డులు అడుగుతుంటే ఇలాంటి వాళ్ళకు కార్డులు జారీచేయడానికి ముందు వాళ్ళ ఐడి, చిరునామా రుజువు మరియు అసలైన మొబైల్ ఫోన్ నంబర్లు మీరు తప్పకుండా తీసుకోవాలని కూడా సలహా ఇవ్వబడుతోంది. అకౌంట్ నంబరు మరియు ఇట్జ్‌క్యాష్ కార్డు పాస్ వర్డ్‌ని కొత్త వాళ్ళెవ్వరికీ ఫోన్‌పై వెల్లడించవద్దని కూడా మీకు సలహా ఇవ్వబడుతోంది. ఇట్జ్‌క్యాష్ కార్డు వెనుక వైపున ముద్రించిన అకౌంట్ నంబరు మరియు పాస్‌వర్డ్ మాస్క్‌ని మీరు గీరకూడదు.

ఈ సూచనలను ఎవరైనా అతిక్రమించినట్లు కనుగొంటే, ఇలాంటి మోసపూరిత స్కీమ్‌లు/స్కామ్ నుంచి ఉత్పన్నమయ్యే బాధ్యతలన్నిటి నుంచి ఐఎఫ్‌టిఎస్‌పిఎల్ తప్పుకుంటోంది మరియు ఇలాంటి మోసపూరిత స్కీమ్/ల వల్ల తీసుకోబడే ఏదైనా చర్యకు లేదా క్లెయిమ్‌కి అది బాధ్యురాలు కాదు మరియు బాధ్యత వహించదు.

ఇలాంటి మోసపూరిత స్కీమ్/లలో పాల్గొన్న మరియు లేదా ప్రమేయం ఉన్న పంపిణీదారులు మరియు ఫ్రాంచీస్‌లపై ఐఎఫ్‌టిఎస్‌పిఎల్ తగిన చట్టబద్ధ చర్య తీసుకుంటుంది. ఇలాంటి మోసపూరిత కార్యకలాపంతో

మీకు ప్రమేయం ఉన్నట్లు తేలితే పంపిణీదారుల నుంచి అందిన ఫండ్స్ మొత్తాన్ని నిలిపివేసే హక్కు కూడా ఐఎఫ్‌టిఎస్‌పిఎల్‌కి ఉంది.

మీకు ఇలాంటి కాల్ ఏదైనా అందితే లేదా ఇలాంటి సంఘటన ఏదైనా మీకు తెలిస్తే, వెంటనే 022-61125757 నంబరులో ఐఎఫ్‌టిఎస్‌పిఎల్‌కి తెలియజేయవలసిందిగా లేదా మాకు help@itzcash.comకి ఇమెయిల్ చేయవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాము.

ఇలాంటి అపరిచిత/అనుమానిత కాల్స్‌ని ప్రోత్సహించవద్దని లేదా ఇంటరేక్ట్ అవ్వోదని మరియు ఇలాంటి బోగస్ స్కీమ్/స్కామ్‌లకు బాధితులు అవ్వొద్దని మీకు సూచిస్తున్నాము.

ధన్యవాదాలు
ఇంటరాక్టివ్ ఫైనాన్షియల్ అండ్ ట్రేడింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,
26/04/2011